www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక




సంపుటి 02 — సంచిక 119 — రంగారెడ్డి — బుధవారం 23 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

## అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- దళితులు, ఆదివాసీలు, గిరిజనులను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలు
- పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



వాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మంగళవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నిర్వహించిన కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీని దళితులు, ఆదివాసీలు, గిరిజనులు ఇప్పటికీ మరిచిపోలేదని పేర్కొన్నారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 31 శాతం మంది లబ్ధిదారులు దళితులేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు.

## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

- ముగ్గురు చిన్నారుల మృతి తీవ్ర విషాదం.. మరో 23 మందికి గాయాలు
- ప్రతి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: కేటీఆర్



ఆదిలాబాద్ రిమ్స్
ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం



## ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

- ఏసీ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృతి
- 24 మందికి అస్వస్థత ..ప్రయివేటు ఆస్పత్రులకు తరలింపు
- విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఆస్పత్రిని సందర్శించినవైద్యారోగ్య శాఖ మంత్రి

ఆదిలాబాద్ రిమ్స్
ఆస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తల్లి గర్భం నుంచి బయటకు వచ్చి కండ్లు కూడా సరిగా తెరవని నవజాత శిశువులు చికిత్స పొందుతున్న ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా

## వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

: జాతీయ గీతం 'వందేమా తరం'ను పూర్తిగా పాడేందుకు అభ్యంతరం వ్యక్తం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికి జాతీయ గీతం నిడివి, పరిధిని పెంచేందుకు అధికారం ఉందని, ఇది వ్యక్తిగత, సామూహిక మతస్వేచ్ఛను



## ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

- ఐరాస జనరల్ అసెంబ్లీలో ట్రంప్ బెదిరింపు



పశ్చిమాసియాలో యుద్ధం ముగిం పుపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడులను పునఃప్రారంభించాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకో వాల్సి ఉందన్నారు. నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికల

## అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

హైదరాబాద్ సెప్టెంబర్ 22 : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ,



## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

- దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న అనంత్ నాగ్
- ఉత్తమ నటుడి అవార్డును అందుకున్న మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్
- 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ అవార్డులు
- తెలుగు సినిమాలు 'పుష్ప 2', 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'లక్కీ భాస్కర్'కు అవార్డులు



ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో తారల తళుకుబెళుకుల మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు ప్రముఖ సినీ నటులు, సాంకేతిక నిపుణులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని, చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను ఈ అవార్డు వరించింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఈ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందు కున్నారు.

మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు




ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 12 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. వీటిలో యూపీలో 10, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ద్వైవార్షిక ఎన్నిక జరగనుంది. ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబర్ 29న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 వరకు గడువు విధించారు. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన, 9న ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే

## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



2లో

## దసరాకు పింఛన్లు

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



2లో

# కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది..

-మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ కూసుకుంట్ల ప్రభాకర్.

-ఎన్ని గంటలు విద్యుత్ ఇస్తున్నారో తేల్చడానికి లాగ్‌బుక్ వివరాలను చూపించాలి...





**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమై, రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వ్యవసాయ విద్యుత్ కోతలను నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ?ఈ సందర్భంగా కూసుక ంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వ్యవసా యానికి విద్యుత్ సరఫరా జరగడం లేదని ఆరోపించారు. వేళాపాళా లేని విదు య్త్ కోతల వల్ల బోర్లు, మోటార్లపై ఆధారపడిన రైతులు సాగునీరు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ?వ్యవసాయ రంగానికి రోజుకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ ఇస్తున్నారో తేల్చడానికి లాగ్‌బుక్ వివరాలను చూపించాలని డీఈని కూసుకుంట్ల కోరారు. అయితే అధి కారులు వెంటనే వివరాలు వెల్లడించకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తామని దా టవేసే ప్రయత్నం చేశారని తెలిపారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, ఇకపై అదనంగా రెండు గంటల విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ?"మాజీ సీఎం కేసీఆర్ కట్టిన ఇల్లు, ఏర్పరిచిన వ్యవస్థను పదేళ్లపాటు సక్కగా నడిపి రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చాం. అదే వ్యవస్థను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నడపలేకపోతోంది?" అని కూసుకుంట్ల ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో 'రెండు గంటల కరెంట్' అంటూ ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు అధికారంలో ఉండి కనీసం ఆరు గంటల కరెంట్ కూడా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ రైతుల సమస్యలు పట్టడం లేదని, మంత్రుల చుట్టూ తిరగడానికే పరిమితమయ్యారని విమర్శించారు. ?అధికారులు ఇచ్చిన హామీ మేరకు అదనపు కరెంట్ సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుర్కంటి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, ఇందిరా రాజారత్నం, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతు బంధు మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు జే జే రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దోర్నాల సత్తిబాబు, ఎమ్మెస్ గౌడ్, నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో ఇంటింటి ఓటరు జాబితా సర్వే

-ఎస్ఐఆర్‌లో భాగంగా బీఎల్ఓలతో కలిసి ర్యాల రాజేందర్ యాదవ్ పర్యటన



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026)లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం, మెట్టుగూడ డివిజన్ పరిధిలో మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ర్యాల రాజేందర్ యాదవ్ బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ)లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను ఓటరు జాబితాతో సరిచూశారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాల తొలగింపు, ఓటర్ల పేర్లు, చిరునామాల్లో ఉన్న తప్పుల సవరణ, చిరునామా మార్పు తదితర అంశాలను పరిశీలిం చారు. 18 ఏళ్లు నిండినప్పటికీ ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకుని ఓటర గా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ బూత్ స్థాయి అధికారులకు సహకరించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని ర్యాల రాజేందర్ యా దవ్ కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామకృష్ణ, బీఎల్ఓ అరవింద్, కాంగ్రెస్ నాయకులు ప్రీతివి రాజ్, మల్లికార్జున, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తూర్పునూరి మల్లేష్ గౌడ్,,



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగారెడ్డిగూడెంలో నిరుపేద కుటుంబం చెందిన తీగల శేఖర్ గౌడ్ అకాల మరణంతో విషాదం నెలకొంది. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉండడంతో ఆకుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పునూరి మల్లేష్ గౌడ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తీగలశేఖర్ గౌడ్ మృతికి సంతాపం తెలిపి. ఆ కుటుంబానికి 10,000వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతునికి ఇద్దరు ఆడపిల్లలు వాళ్ల చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పాగుల శ్రీశైలం గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, ఉప్పాగుల సురేష్ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తూర్పునూరి బాల నరసింహ, ఉప్పాగుల అరుణ్ గౌడ్, తూర్పునూరి శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## రాజరాజేశ్వరి కాలనీ ఫేస్ 2 వినాయక మండపంలో అన్నప్రసాద వితరణ

**హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**హయత్ నగర్ బొమ్మల గుడి రాజరాజేశ్వరి కాలనీ ఫేస్ 2 లో కాలనీ ఆధ్వర్య ంలో నెలకొల్పిన వినాయక మం డపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేప ట్టారు. భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మాని ్న చేపట్టడం అభినందనీయమని కాలనీ ప్రజలు అన్నారు. అన్నదానం మహా పుణ్యధానమని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన సనాతన ధర్మం చూపిన ఆ హార మహత్యం అన్నదానమని అన్నదానం చేయడం ఎంతో పుణ్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి కాలనీ కమిటీ నాయకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నల్గొండలో డ్రైన్ యంత్రాల ప్రారంభోత్సవం



**నల్గొండ`వార్త మిర్రర్ సెప్టెంబర్ 22.** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసే దిశగా నూతనంగా కొనుగోలు చేసిన మూడు డ్రైన్ క్లీనింగ్ మిషన్ వాహనాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణను ఆధునికీకరించేందుకు ఈ వాహనాలు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ యంత్రాలు అందుబాటులోకి రావడంతో డ్రైనేజీ వ్యవస్థలో తలెత్తే సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించే అవకాశం కలుగుతుందని తెలిపారు. నగరంలోని కాలువలు, డ్రైనేజీ మార్గాల్లో పేరుకుపోయే వ్యర్థాలను తొలగించడంలో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పేర్కొన్నారు. మానవ శ్రమను తగ్గిస్తూ పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటివల్ల వీలు కలుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో సాంకేతికతను వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. నగర అభివృద్ధిలో పరిశుభ్రత ముఖ్యమైన అంశమని, ఈ దిశగా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా డ్రైనేజీ సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తలెత్తే నీటి నిల్వలు, కాలువల మూసుకుపోవడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. నగర పారిశుద్ధ్య వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు.

# నాణ్యతలో రాజీ పడొద్దు

**ఖమ్మం, వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22.**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద తరుణీ హట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవన సముదాయ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, పనుల వేగం, నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగపడే కీలక భవన నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి వివిధ విభాగాల పనులను పరిశీలించారు. భవన నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి, పనుల నాణ్యత, అమలు విధానాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రజా ధనంతో చేపడుతున్న ప్రతి పనిలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవనం పూర్తయితే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల సేవలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రజలు వివిధ పనుల కోసం వేర్వేరు కార్యాలయాలకు తిరగాల్సిన పరిస్థితి ఉందని, కొత్త భవనం అందుబాటులోకి వస్తే ప్రభుత్వ సేవలు మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు సమయాన్ని ఆదా చేయడంతో పాటు ప్రభుత్వ సేవల పంపిణీ కూడా మరింత సమర్థవంతంగా మారుతుందని మంత్రి వివరించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ భవనం ప్రభుత్వ పరిపాలనకు కేంద్రంగా నిలవనున్నదని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

# ఆందోల్‌కు క్రీడా అభివృద్ధి వరం

**జోగిపేట, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22.** ఆందోల్ నియోజకవర్గానికి మరో భారీ అభివృద్ధి కానుక లభించింది. ఆందోల్--జోగిపేటలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ?10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 21న జి.ఓ.ఆర్.టి. నెం.282 ద్వారా పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఈ నిధులతో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. ఆందోల్ నియోజకవర్గ యువతకు మెరుగైన క్రీడా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందనా న్నరు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి ద్వారా క్రీడాకారులకు ఆధునిక వసతులు అందు బాటులోకి రానున్నాయి. శిక్షణ, పోటీలు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు కూడా మెరుగైన అవకాశాలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆందోల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలతో పాటు క్రీడా రంగానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యువత అభివృద్ధి చెందితేనే సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆందోల్ ప్రాంతం క్రీడా కార్యకలా పాలకు కేంద్రంగా మారే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయ పడుతు న్నారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా రంగంలో కొత్త ప్రతిభను వెలికితీయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిం చన ుంది. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే రాజనర్సింహ పేర్కొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

# సేవా భావానికి ప్రతీక

**- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ గణనాథుడికి "చప్పన్ భోగ్" 56 రకాల వంటకాలతో మహా ప్రసాదం నైవేద్యం.!**



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి**కృష్ణ గోపాల్ సేవాసమితి ప్రధాన కార్యాలయంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడికి కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్– దివ్య అగర్వాల్ దంపతులచే మహా గణపతికి "చప్పన్ భోగ్" 56 రకాల వంటకాలతో మహా ప్రసాదం నైవేద్యంగా స్వామివారికి ప్రసాదించారు. విగ్నేశ్వరుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చింతలకుంట సమీపంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులు మధ్యాహ్న భోజనం స్వీకరించినట్లు సమితి సభ్యులు తెలిపారు"చెప్పన్ భోగ్" కృష్ణుడికి కృతజ్ఞతగా గోకుల వాసులు సమర్పించిన నైవేద్యం– డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ద్వాపర యుగంలో ఇంద్రుడి ఆగ్రహం వల్ల కురిసిన భారీ వర్షాల నుండి గోకుల వాసులను రక్షించడానికి కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలు పై ఏడు రోజుల పాటు ఎత్తాడు సాధారణంగా కృష్ణుడు రోజుకు 8 సార్లు ఆహారం తీసుకుంటాడు కానీ ఆ ఏడు రోజులు ఆయనకు ఆహారం నీరు లేకుండా ఉండిపోయాడు వర్షాలు తగ్గి అంతా ప్రశాంతంగా మారిన తర్వాత కృతజ్ఞతగా గోపికలు మరియు గోకుల వాసులు శ్రీకృష్ణుడు ఆ ఏడు రోజులు కోల్పోయిన ఆహారాన్ని కి బదులుగా (7 రోజులు  రోజుకు 8 సార్లు =56)56 రకాల ప్రత్యేక వంటకాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు అప్పటినుండి ఈ సాంప్రదాయం "చప్పన్ భోగ్" ప్రాచుర్యం పొందింది అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మనోజ్ గౌరీశెట్టి, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వినాయక నిమజ్జన  ఏర్పాట్లు పకడ్బందీగా  చేయాలి

**- శాంతియుతంగా శోభాయాత్ర లు నిర్వహించాలి**
**భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి**
**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి ఏర్పాట్ల పరిశీలన**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ -22** భక్తి శ్రద్ధలతో రాయికల్ పట్టణంలో  వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు.  ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు.  అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకవాలని అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. నిమజ్జనం వేడ ుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతి యుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో నాన్-టీచింగ్ ఉద్యోగుల జేఏసీ ఆందోళనకు పిలుపు

**- సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా నిరసనలు...**
**- అక్టోబర్ 23 నుంచి ఆందోళన కార్యక్రమాలు.. నవంబర్ 17 నుంచి రిలే నిరాహార దీక్ష**

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22:** ఉస్మానియా యూనివర్సిటీలో నాన్–టీచింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) దశలవారీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డికి జేఏసీ ప్రతినిధులు వినతి పత్రంతో పాటు సమ్మె నోటీసును అందజేశారు. అక్టోబర్ 19, 2026లోగా సమస్యలను పరిష్కరించాలని యూనివర్సిటీ అధికారులకు గడువు విధించారు. గడువులోగా సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని జేఏసీ స్పష్టం చేసింది.నాన్–టీచింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పాత పెన్షన్ విధానం అమలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ సమస్య పరిష్కారం, అంతర్గత పదోన్నతులు కల్పించడం, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం లేదా కాలపరిమితి వేతన విధానం అమలు చేయడం వంటి డిమాండ్లు ఉన్నాయి. అలాగే 1,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల భవిష్య నిధి 60 శాతం బకాయిలను వెంటనే చెల్లించాలని జేఏసీ కోరింది.రిటైర్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.3 లక్షలు, రూ.4 లక్షల ప్రయోజనాలను వెంటనే అమలు చేయాలని, వైద్య ఖర్చుల పునఃచెల్లింపు పరిమితిని రూ.10 వేల నుంచి రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేసింది. వీటితో పాటు ఉద్యోగులకు సంబంధించిన ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరింది. .



## డీసీసీ అధ్యక్షురాలికి కాంగ్రెస్ నేత రమేష్ యాదవ్ అభినందనలు



**బాలాపూర్, మన వార్త మిర్రర్** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితురా లైన  బడంగ్ పేట మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు బచ్చనబోయిన రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.

### శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ పనులను పరిశీలణ



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణంలో భాగంగా మంగళవారం స్లాబ్ పనులను భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, డా॥ తురగ రాజారెడ్డి, బండారు కమలాకర్ రావు, జిల్లా విద్యాపీఠం కార్యదర్శి కూర్మ పెద్ద మల్లారెడ్డి, గాజేంగి అశోక్, బొమ్మకంటి రాంగోపాల్, కడకుంట్ల ప్రభాకర్, మామిడాల లక్ష్మీ నారాయణ, బిరుదరాజు సుభాష్ రాజు, చౌడారపు సతీష్, సింగు నరేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ కార్యక్రమానికి అవసరమైన సహకారం, తదుపరి కార్యాచరణపై చర్చించారు. విద్యా సేవకు చేయూతగా శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధి, భవన నిర్మాణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్ మార్పుపై విద్యుత్ అధికారులకు సన్మానం





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ,మెట్రో సెప్టెంబర్ 22**: చాణక్యపురి కాలనీ ప్రధాన రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చేందుకు కృషి చేసిన విద్యుత్ అధికారులను చాణక్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక దుర్గామాత ఆలయ చైర్మన్ రాములు గౌడ్ ఘనంగా సన్మానించారు.హబ్సిగూడ విద్యుత్ విభాగం డీఈ సుబ్బారావు, ఏడీఈ రమేష్, ఏఈ విజయ తదితరులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆలయ చైర్మన్ రాములు గౌడ్, చాణక్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్, కృష్ణ, నర్సింగ్‌రావు, అక్బర్ తదితరులు మాట్లాడుతూ.. కాలనీ ప్రధాన రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు స్పందించారని తెలిపారు.ప్రత్యేక నిధులు కేటాయించి ట్రాన్స్ ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన అధికారులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసం స్పందించి సమస్యలను పరిష్కరించే అధికారులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని వారు అన్నారు.

### ఓయూ క్యాంప్ నంబర్ 6లో గణనాథుడికి ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 22..** తార్నాక డివిజన్ లోని ఓయూ  క్యాంప్ నంబర్ 6లో గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు రామేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ తో కలిసి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పా ల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డిం చా రు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నా రు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టు కుం ది. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్‌తో పాటు స్థానికులు ప్రశాంత్, ఆర్. నాగరాజు, రాజు గౌడ్, రమేష్ యాదవ్, భూపాల్, రాంబాబు ముదిరాజ్, అరుణ్ కుమార్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్‌లో రూ.61,500కు గణపతి లడ్డూ వేలం

### - లడ్డూను దక్కించుకున్న కాంగ్రెస్ కిషోర్ యాదవ్



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22:** లాలాపేట్ బొడ్రాయి వద్ద శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు అందుకున్న గణపతి లడ్డూను వేలం నిర్వహించారు. వేలంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కిషోర్ యాదవ్ రూ.61,500కు గణపతి లడ్డూను దక్కించుకున్నారు.లలడ్డూ వేలంలో దక్కడం ఎంతో ఆనందంగా ఉందని కిషోర్ యాదవ్ తెలిపారు. గణనాథుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్పంతో చేతులు కలుపుదాం.! రోడ్లను శుభ్రం చేద్దాం.. స్వచ్ఛభారత్ ను సహకారం చేద్దాం.!

### -గుట్కా పొగాకు విక్రయాలపై ఉక్కు పాదం - సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### -హానికర ఉత్పత్తుల విక్రయాల నియంత్రణ లక్ష్యంగా- తాజ్ పూర్ గ్రామపంచాయతీ




**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ స్వచ్ఛత హీ సేవ 2026 కార్యక్రమం లో భాగంగా తాజ్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్లను శుభ్రం చేశారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేయడం సామాజిక నేరమని అందుకు తగిన మూల్యం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే అని ప్లాస్టిక్ తదితర చెత్త మన పరిసరాల్లో వేయకుండా సమీప చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని సూచించారు.

### గుట్కా పొగాకు విక్రయాలపై ఉక్కు పాదం-సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

గ్రామ ప్రజలు ముఖ్యంగా యువత ఆరోగ్యం దృశ్య గ్రామంలో గుట్కా, పాన్ మసాల ా, పొగాకు, నికోటిన్, డ్రగ్స్, గంజాయి సంబంధిత ఉత్పత్తులను విక్రయించకూడదని గ్రామ కిరాణా షాపుల యాజమాన్యులకు తాజ్ పూర్ గ్రామ పంచాయతీ తరపున ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగింది. అధిగమించి అమ్మినచో జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## సనాతన ధర్మం చూపిన ఆహార మహత్యం అన్నదానం- బండారు మనుదీప్

### - బండారు మనుదీప్ ను సన్మానించిన- టీం యువసేన సభ్యులు



**ఎల్ బి నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**ఎల్ బి నగర్ శ్రీరామ్ కాలనీ లో టీం యువసేన అసోసియేషన్ నెలకొల్పిన వినాయకుని మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్ హాజరయ్యారు. విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅన్నదానం మహా పుణ్యదానమని,అన్నం పరబ్రహ్మ స్వరూపం అని,మన సనాతన ధర్మం చూపిన ఆహార మహత్యం అన్నదానమని, అన్నదానం చేయడం ఎంతో పుణ్యం వస్తుందని తెలిపారు. అనంతరం టీం యువసేన సభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు మన ుదీప్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్, టీం యువసేన అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ లో మండల స్థాయి సమీక్షా సమావేశం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22**




అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి సమీక్షా సమావేశంమండలంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల పురోగతిపై మండల ప్రత్యేక అధికారి (సీఈఓ) గౌతమ్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆత్మ చైర్మన్ గంగా రెడ్డి, ఎంపీడీఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పాక్స్ చైర్మన్లు తదితరులు హాజరయ్యారు. స మావేశంలో వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. 1)వ్యవసాయ శాఖఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావంపై చర్చించారు. రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు2) తాగునీటి సరఫరా. మండలంలోని అన్ని ఓ.హెచ్.ఎస్.ఆర్ లు (ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్స్) పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తాగునీటి సరఫరా పైప్‌లైన్‌లలో ఉన్న లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు.అధికారులు, సిబ్బంది గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి, తాగునీటి సరఫరా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.3)విద్యుత్ శాఖగ్రామాల్లో ఉన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వంగిపోయిన/దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను సరిచేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో డీటీఆర్ లను (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్) ఏర్పాటు చేయాలని సూచించారు.4)వైద్య ఆరోగ్య శాఖగ్రామాల్లో డీవాటరింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు..పీఎం టీబీ ముక్త భారత్ కార్యక్రమం కింద క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, అనుమానితులను గుర్తించి టీబీ పరీక్షలు చేయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.5)వీబీ -జిరామ్-జి వీబీ -జిరామ్-జి కార్యక్రమం కింద గ్రామ పంచాయతీలలో జలసిరి పనులను చేపట్టాలని సూచించారు. మొత్తం 318 పనుల జాబితాపై సమీక్ష నిర్వహించి, సంబంధిత గ్రామ పంచాయతీలు పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.6)సెర్ప్ శాఖదీర్ఘకాలంగా పదవుల్లో కొనసాగుతున్న వో కార్యవర్గ సభ్యులకు సంబంధించి ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వో భవనాల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.7)ఆర్ అండ్ బి శాఖగ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు, నిర్వహణ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం కల్పించేలా రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.8)ఆర్టీసీ రవాణా సౌకర్యంగ్రామ పంచాయతీలకు ఆర్టీసీ బస్సు కనెక్టివిటీపై సమీక్ష నిర్వహించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు నెకర్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా గృహ నిర్మాణ శాఖ, అటవీ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పశుసంవర్ధక శాఖ తదితర శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పుంోగతిని కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి/సీఈఓ మాటాడుతూ, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

## సీపీఎస్--ఓపీఎస్ సమస్య పరిష్కారానికి టీజీఓల భరోసా

### - ఉస్మానియా ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యలపై సమన్వయంతో ముందడుగు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22:** ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) నాయకత్వంతో మంగళవారం సార్థకమైన సమావేం జరిగింది. ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యలపై విస్తృతంగా చర్చించిన నాయకులు వాటి పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, బి. వెంకటయ్య, డా. రామారావు పాల్గొన్నారు. టీజీఓ, ఉస్మానియా విశ్వవిద్యాల యానికి చెందిన నాయకులు డా. గండూరి వెంకట్, ఎం.బి. కృష్ణ యాదవ్, డా. చలమల్ల వెంకటేశ్వర్లు, అబ్దుల్ ఖాదీర్ ఖాన్, అక్బర్ బేగ్, కుమార్ బి. సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు.ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్), పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు సంబంధించిన సమస్య పరిష్కారంతో పాటు ఉద్యోగులు, అధ్యాపకుల సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.సీపీఎస్--ఓపీఎస్ సమస్య పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులతో చర్చించి, ఉద్యోగులు, అధ్యాపకుల న్యాయబద్ధమైన ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని టీజీఓ నాయకత్వం హామీ ఇచ్చింది. సమస్య పరిష్కారానికి అవసరమైన స్థాయిలో ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి టీజీఓ నాయకత్వం, విశ్వవిద్యాలయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయిం చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను కొనసాగించాలని సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

## వినాయక నిమజ్జనాల సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలి

### - జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

### - శాంతిభద్రతలు, ట్రాఫిక్ మరియు భద్రతకు ప్రత్యేక చర్యలు

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లాలో 2026 వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలాలు, గ్రామాలు మరియు పట్టణాల్లో సుమారు 4,000 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. వీటిలో ఈరోజు వరకు సుమారు 750 విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించబడింది.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో రేపు జిల్లాలో సుమారు 2,000 నుంచి 3,000 వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయి. వీటిలో భువనగిరి డివిజన్ పరిధిలో సుమారు 800, యాదాద్రి సబ్-డివిజన్ పరిధిలో సుమారు 850, చౌటుప్పల్ సబ్-డివిజన్ పరిధిలో సుమారు 1,350 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి.నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రత కోసం బందోబస్తులో అదనపు ఎస్పీలు-02, డీఎస్పీలు-04, ఇన్స్పెక్టర్లు-15, ఎస్సైలు-30, సుమారు 500 మంది లా ఒ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసు, సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ, స్పెషల్ బ్రాంచ్, స్పెషల్ టీమ్స్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్, క్రైమ్ టీమ్స్ అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. మరియు పోలీస్ వారికి సహకారంగా ఫైర్ సిబ్బంది మరియు (ఎన్ ఎన్ డి ఆర్ ఎఫ్) సిబ్బంది, మున్సిపాలిటీ గ్రామపంచాయతీ ఎలక్ట్రిసిటీ మరియు తదితర శాఖల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

**భువనగిరి పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లు**

భువనగిరి పట్టణంలో గణనాథుని శోభాయాత్ర నిర్వహించనున్నారు. విగ్రహాల నిమజ్జనం భువనగిరి చెరువులో సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖతో పాటు మండపాలా నిర్వాహకులు,సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా జిల్లాలోని ముఖ్యమైన నిమజ్జన ప్రాంతాలైన బీబీనగర్ చెరువు, రాయగిరి చెరువు, యాదగిరిగుట్ట నల్లచెరువు, గోధుమకుంట చెరువు, ఆలేరు సాయిగూడెం చెరువు, రాఘవాపురం చెరువు, వలిగొండ చెరువు, సంగెం భీమలింగం కత్వ, రామన్నపేట తుమ్మలగూడెం చెరువు, చౌటుప్పల్ చిన్నకొండూరు చెరువు, మల్కాపూర్ చెరువు, డి. నాగారం చెరువు, మోత్కూరు చెరువు మరియు పోచంపల్లి చెరువు తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేశారు.నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, గజ ఈతగాళ్లు, లైటింగ్, బారికేడింగ్, సీసీటీవీ కెమెరాలు మరియు ఇతర అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రవాదకర ప్రాంతాల్లో ప్రజలు నీటిలోకి దిగకుండా ప్రత్యే క నిఘా ఏర్పాటు చేయబడుతుంది.ప్రజలకు ముఖ్య సూచనలు వినాయక విగ్రహాల ఊరేగింపులను నిర్ణయించిన మార్గాల్లోనే నిర్వహించాలి నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి నీటిలోకి వెళ్లరాదు. పిల్లలు, వృద్ధులు మరియు మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోబడతాయి ట్రాక్టర్లు, లారీలు తదితర వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించరా దు. వాహనాలపై నిలబడి లేదా ప్రమాదకరంగా ప్రయాణించరాదు ఊరేగింపుల సమయంలో అగ్నిప్రమాదాలకు లేదా ఇతర ప్రమాదాలకు కారణమయ్యే విధంగా బాణసంచా వినియోగించరా, సౌండ్ సిస్టమ్స్ వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు సమయ పరిమితులను తప్పనిసరిగా పాటి ంచాలి.ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు మరియు సున్నిత ప్రాంతాల వద్ద శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా శబ్దం చేయ రాదు.నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలు, పోలీసు బందోబస్తు మరి యు ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు, గొడవలు లేదా అనుమా నాస్పద వ్యక్తులు/వస్తువులు కనిపించినా వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దు మరియు వాటిని ఫార్వర్డ్ చేయవద్దు.నిమజ్జన సమయంలో ప్రజలు క్రమశిక్షణ పాటిస్తూ, ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలి.వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వ హించేందుకు జిల్లా8 పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టింది. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు మరి యు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి, వినాయక నిమ జ్జన వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సురక్షితంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ కోరారు

